Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

శనివారం
5 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 149
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

## బీహార్‌లో మళ్లీ చెడుతున్న బీజేపీ-జేడీయూ బంధం



- నితీశ్ ప్రధాని అవుతారన్న మంత్రి జమాఖాన్...
- నితీశ్ కుమార్ ప్రధాని అయితే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్న మంత్రి జమాఖాన్
- ప్రధాని కుర్చీ ఖాళీ లేదన్న బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజయ్ అలోక్
- బీహార్‌లో నితీశ్‌ను గద్దెదింపేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్న ఆర్జేడీ

# గచ్చిబౌలిలోనే స్పోర్ట్స్ వర్సిటీ

- పీపీపీ విధానంలో ప్రత్యేక బోర్డుతో నిర్వహణ
- అన్ని స్టేడియాలు, మైదానాలు యూనివర్సిటీ పరిధిలోకే
- క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు
- జాతీయ, అంతర్జాతీయ విధానాల అధ్యయనంతో కొత్త విధానం
- ముసాయిదా విధానంపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు



**శుభ తెలంగాణ హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గచ్చిబౌలి స్టేడియం ప్రాంగణం 70 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, వివిధ క్రీడలకు సంబంధించి సదుపాయాలన్నీ ఇప్పటికే ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేస్తే సరిపోతుందని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో.. కొత్త స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై చర్చించేందుకు అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా విశ్వవిద్యాలయాన్ని 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'గా వ్యవహరించాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా - మిగతా3లో

- రేపు ఢిల్లీకి సీఎం.. 2రోజులు అక్కడే ఉగ్రవాద నియంత్రణపై కేంద్రం
- నిర్వహించే సదస్సుకు హాజరు అధిష్ఠానం పెద్దలనూ కలిసే చాన్స్

## షాంఘై సదస్సుకు పాక్ వెళ్తున్న జైశంకర్



- అక్టోబర్ 15, 16న పాకిస్థాన్‌లో కేంద్రమంత్రి జైశంకర్ పర్యటన
- ఇస్లామాబాద్ వేదికగా వార్షిక షాంఘై సహకార సంఘం సమావేశం
- ఎస్సీవో సదస్సుకు ఆతిథ్యమిస్తున్న పాక్
- ఈ సమావేశానికి హాజరుకానున్న జైశంకర్

## ముఖ్యమంత్రితో కేవీపీ ఢీ అంటే ఢీ



3

నర్మగర్భ చురకలతో రేవంత్‌కు లేఖ
రాష్ట్రాన్ని అప్పులపాలు చేయొద్దనే చేపట్టలేదు
నా ఇల్లు బఫర్‌జోన్‌లో ఉంటే నేనే కూల్చేస్తా
మార్కింగ్ పారదర్శకంగా జరగాలి: కేవీపీ


# కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

- పని చేస్తే గుర్తింపు.. దానికి నేనే ఉదాహరణ
- మరో పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్సే
- రాజకీయాల్లోకి నన్ను తీసుకొచ్చింది డీఎస్సే
- ఎప్పటికీ ఆయనను గురువుగానే భావిస్తాను
- రేవంత్ ఆధ్వర్యంలో హామీలన్నీ నెరవేరుస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో సన్మానం.. బహిరంగ సభ



**శుభ తెలంగాణ నిజామాబాద్**

'కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు.. రాబోయే రోజులు మీవే.. అందరికీ పదవులు వస్తాయి.. కొంత ఓపిక పట్టండి.. సీఎం రేవంత్‌రెడ్డి నేను, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అధికారం రావడానికి కష్టపడ్డాం. కార్యకర్తల కోసం పని చేస్తాం. అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తాం'.. అని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 14 మంది మావోయిస్టులు మృతి
- దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులో కాల్పుల మోత
- నెత్తురోడిన అబూజ్ మాడ్ అటవీప్రాంతం
- భారీగా ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

2లో

# ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే

- అవసరమైతే రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి.. రుణమాఫీ చేయిస్తా
- దసరా పండుగలోపు రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలి
- ప్రభుత్వం మాటలు నమ్మి రూ. 2 లక్షలపైన అప్పు కడితే రుణమాఫీ కాలేదు
- రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చేయ్
- రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు అని తేలిపోయింది

**శుభ తెలంగాణ మహబూబాబాద్**

దసరా పండుగలోపు రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. అవసరమైతే దసరా పండుగ తర్వాత ఢిల్లీకి పోయి రాహుల్ గాంధీ ఇంటి ముందు కూడా ధర్నా చేస్తాం. వరంగల్ డిక్లరేషన్‌లో మాటిచ్చిన ప్రకారం.. రుణమాఫీ చేస్తావా.. చెయ్యవా.. అని రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి మీకు రుణమాఫీ చేయిస్తాను. విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. మీరు ధైర్యంగా ఉండండి అని రైతులకు హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం మాటలు నమ్మి రూ. 2 లక్షలపైన అప్పు కడితే - మిగతా3లో



# నాకో పదవి అంటున్న సోము

**రాజమండ్రి :** సోము వీర్రాజు.. పరిచయం అక్కర్లేని పేరు. ఆయన ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నన్నాళ్లూ జగన్ భజన చేసి తరించారు. జగన్ అడ్డగోలు నిర్ణయాలను, విధానాలనూ రాజును మించిన రాజభక్తి అన్న స్థాయిలో మద్దతు తెలిపి పునీతులయ్యారు. ఒక సమయంలో ఆయన బీజేపీ అధిష్ఠానానికి రాసిన లేఖలో అప్పట్లో రాష్ట్రంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కారణంగా ఏపీలో బీజేపీ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా తయారైందని పేర్కొన్నారు. ఆయన ఆ లేఖ రాసిన సమయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పుడు అధికారంలో లేదు.. అధికారంలో ఉన్న వైసీపీతో సోము వీర్రాజు అంటకాగుతున్నారు. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా. ఆ హోదాలో ఉన్న ఆయన రాష్ట్ర పార్టీ బలహీనం కావడానికి విపక్ష నేత కారణం అంటూ అధిష్ఠానానికి లేఖ రాయడాన్ని బీజేపీ శ్రేణులే తప్పుపట్టాయి.అదొక్కటే కాదు.. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఆయన టార్గెట్ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నట్లుగా విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ కు వంత పాడటం కోసం ఆయన ఒంటెత్తు పోకడలకు పోయారు. అప్పట్లో ఆయన తీరును సొంత పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులే జీర్ణించుకోలేకపోయారు. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే ఉన్న బీజేపీని కనీసం ఉనికి మాత్రంగా కూడా లేకుండా చేయడమే లక్ష్యమా అన్నట్లుగా అప్పట్లో సోము వీర్రాజు తీరు



ఉండేది.సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీజేపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం నుంచి ఒక ప్రతినిథి వర్గం హస్తినకు వెళ్లి మరీ సోము వీర్రాజుపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసింది. దానిపై సీరియస్ గా స్పందించిన బీజేపీ హైకమాండ్ వెంటనే పార్టీ రాష్ట్ర వ్యవహారల ఇన్ చార్జ్, అప్పటి కేంద్ర మంత్రి మురళీధరన్ ను రాష్ట్రానికి పంపింది. ఆయన నేరుగా రాజమహేంద్ర వరం వచ్చి పార్టీ నేతలతో బేటీ అయ్యారు. ఈ భేటీలో కూడా సోము వీర్రాజుపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అప్పట్లో ఏపీలో జగన్ ప్రభుత్వ అవినీతిపై చార్జిషీట్ దాఖలు చేయాలని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశించినా సోము వీర్రాజు నేతృత్వంలోని పార్టీ రాష్ట్ర శాఖ ఆ పని చేయలేదు. ఇదంతా ఎందుకుంటే సోము వీర్రాజు ఎంతగా జగన్ భజనలో తరించారో చెప్పడానికే. అటువంటి సోము వీర్రాజు ఇప్పుడు స్వరం మార్చేశారు. చంద్రబాబు భజనకు రెడీ అయిపోయారు.

తిరుమలలో స్వచ్ఛమైన లడ్డు తయారు చేసి భక్తులకు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. అందుకు చంద్రబాబు తరఫున తానూ పూచీ అని వాక్రుచ్చారు. తిరుమల వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధోరణి హేయం అని విమర్శలు గుప్పించారు.జగన్ అధికారంలో ఉండగా మంచి చెడూ మరిచి ఆయనతో అంటకాగిని సోము వీర్రాజును ఇప్పుడు బీజేపీలో పట్టించుకునే నాథుడే లేరు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామే. ఏదో ఒక నామినేటెడ్ పోస్టు, కనీసం ఎమ్మెల్సీ అంటూ సోము వీర్రాజు వెంపర్లాడుతున్నా బీజేపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. దీంతో మళ్లీ పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకోవడానికే సోము వీర్రాజు స్వరం మార్చారని బీజేపీ శ్రేణులే అంటున్నాయి. ఇక తెలుగుదేశం వర్గాలైతే సోము వీర్రాజును వీర లెవెల్లో ట్రోల్ చేస్తున్నాయి.

# తమ్మినేని దారెటు...


**శ్రీకాకుళం :** పాలిటిక్స్ ఈజ్ ఆల్వేస్ ఇంట్రెస్టింగ్. పైగా పేరున్న నేత పదవిలో ఉన్నా లేకపోయినా హాట్ టాపికే. ఏపీలో అలాంటి కటౌటే తమ్మినేని సీతారాం. ఫైర్ బ్రాండ్గా..పదవి ఉన్నా.. లేకపోయినా..తనకంటూ ఓ సెపరేట్ స్టైల్ ఉంటుంది. ప్రత్యర్థులపై మాటల తూటాలతో విరుచుకుపడుతుంటారు. అలాంటి సీనియర్ నేతకు ఇప్పుడు కొత్త కష్టం వచ్చి పడిందట. దశాబ్దాలుగా తను కంచుకోటగా తయారు చేసుకున్న నియోజకవర్గం చేజారిపోతుందన్న భయం వెంటాడుతోందట.ఐదుసార్లు ఎమ్మెల్యేగా..మంత్రిగా, ఏపీ శాసనసభాపతిగా..పనిచేశారు తమ్మినేని సీతారాం. మూడు దశాబ్దాలుగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. అయితే ఆయన 2019లో ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్ అయిన తర్వాత ఆమదాలవలస నియోజకవర్గంలో పరిస్థితులు మారుతూ వచ్చాయి. స్వపక్షంలోనే విపక్షం తయారైంది. సీతారాం గెలుపు కోసం కష్టపడ్డ నేతలే ఆయనపై తిరుగుబాటు చేశారు. సువ్వారిగాంధీ లాంటి సీనియర్ నేత.. ఏకంగా తమ్మినేని సీతారాంపై రెబల్గా పోటీ చేశారు. నియోజకవర్గంలో సొంత



పార్టీలో వ్యతిరేకతకు తమ్మినేని కుటుంబ సభ్యులే కారణమన్న టాక్ జిల్లాలో గట్టిగా వినిస్తోంది.ఇటీవల శ్రీకాకుళం జిల్లా ముఖ్యనేతలతో వైసీపీ అధినేత జగన్ సమావేశం అయ్యారు. ఆ మీటింగ్ తర్వాత తమ్మినేని సీతారాంకు శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్గా బాధ్యతలు అప్పగించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. తమ్మినేనిని వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ బరిలో దించుతారని.. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతలు కొత్త నాయకుడికి అప్పగించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోందంటూ వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తమ్మినేని సీతారాం కొడుకు చిరంజీవి నాగ్ ఆమదాలవలస రాజకీయాల్లో యాక్టివ్గా ఉన్నారు. అయితే అనేక మంది వైసీపీ ద్వితీయస్థాయి నేతలు చిరంజీవి నాగ్ నాయకత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆమదాలవలసకు కొత్త నాయకుడు కావాలన్న చర్చ క్యాడర్లో గట్టిగానే నడుస్తోంది.వయస్సు రిత్యా తమ్మినేని వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్నది కూడా డౌట్. దీంతో తన కుమారుడ్ని ఎలాగైనా ఆమదాలవలస నుంచి బరిలో దించాలన్న ప్లాన్ చేస్తున్నారట. స్థానిక నాయకుల నుంచి మాత్రం వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో..తన వారసుడి రాజకీయ భవితవ్యంపై తెగ బెంగ పెట్టుకున్నారట. తాను నియోజకవర్గ ఇంచార్జ్గా ఉంటేనైనా కొడుకుకు టికెట్ కోసం ఫైట్ చేసే వాడినని.. తనను పార్లమెంట్ ఇంచార్జ్గా వేశారని బాధ పడుతున్నారట. మరి నియోజకవర్గంపై ఉన్న పట్టుతో కొడుకుకే ఇంచార్జ్ బాధ్యతలు వచ్చేలా లాబీయింగ్ చేస్తారా లేక..ఆమదాలవలస నియోజకవర్గానికి తమ్మినేని సీతారం గుడ్ బై చెబుతారో వెయిట్ చేయాల్సిందే

# మూసి ముందుకు సాగేనా

**హైదరాబాద్ :** మూసీ సుందరీకరణ తెలంగాణలో రాజకీయ మంటలు రేపుతోంది. సుందరీకరణ చేసి తీరుతామని అధికార పార్టీ కుండబద్ధలు కొట్టి చెప్తుంటే.. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లు కూల్చి ఎలా ముందుకు వెళ్తారో తాము చూస్తామంటూ విపక్షాలు సవాల్ విసురుతున్నాయి.మూసీ సుందరీకరణ.. తెలంగాణ రాజకీయాల్లో కాక రేపిన అంశం. కాంగ్రెస్ ఎబ బీఆర్ఎస్ గా మారిపోయింది ఈ ఇష్యూ. నార్సింగి టు నాగోల్. 55 కిలోమీటర్ల మేర రూపురేఖలు మార్చి కమర్షియల్ హబ్గా మార్చుతామని అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైంది. సుందరీకరణ పనుల్లో భాగంగా చాదర్ఘాట్ మూసీ పరిధిలో నదీ గర్భంలో ఉన్న ఇండ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇక్కడ ఉన్న 140 నిర్వాసిత కుటుంబాలను చంచల్గూడ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లలోకి తరలించారు..అయితే సర్కారు చర్యలపై ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. ఇది అభివృద్ధినా? పేదలను రోడ్డు మీద వేయడమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వ చర్యలను విపక్షాలు తప్పుబడుతున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రాజెక్టు రాహుల్ డైరెక్షన్లో నడుస్తుందన్నారు. కర్ణాటక సీఎం స్కాంలో ఇరుకున్నారు. అక్కడ డిప్యూటీ సీఎం డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే తెలంగాణ నుంచి బంగారు బాతుగా మూసీ ప్రాజెక్టును ఎంచుకున్నారని ఖఖీ విమర్శించారు. కూల్చివేతల గందరగోళ వాతావరణంతో తెలంగాణలో పండుగ సందడే లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ ప్రాజెక్ట్పై మా విజన్ ఏంటనేది.. రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్న కేటీఆర్, ప్రాజెక్ట్కు సంబంధించి ప్రభుత్వం దగ్గర డీపీఆర్ కూడా లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్పై కేసీఆర్ గతంలో 3 గంటల ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీపై ప్రభుత్వం 3 నిమిషాల వివరణ ఇవ్వగలదా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే మూసీ విషయంలో రాహుల్గాంధీని లాగడమెందుకు? ఏమైనా ఉంటే లోకల్గా మనం.. మనం చూసుకుందామంటున్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేయని కారణంగానే ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. దీనికి కౌంటర్ ఇచ్చిన మంత్రి



పొన్నం ప్రభాకర్ హైదరాబాద్పై ఏ పార్టీకి ప్రేమ ఉందో ప్రజలకు తెలుసన్నారు. కక్ష కట్టింది కాంగ్రెసా? బీఆర్ఎస్సా? అని ప్రశ్నించారు.మరోవైపు, కూల్చివేతలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్లతో సుందరీకరణ అవసరమా? అంత బడ్జెట్ భరించే శక్తి రాష్ట్రానికి ఉందా? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అక్బరుద్దీన్తో కలిసి లండన్ వెళ్లి లండన్ మాదిరి చేస్తామంటే ఎలా కుదురుతుందని ప్రశ్నిస్తున్నారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే కూలుస్తా అంటే ఎలా అంటున్నారు కిషన్ రెడ్డి. మూసీకి రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుదంటున్న కేంద్ర మంత్రి.. కూల్చివేతలను అడ్డుకొని తీరుతామని అంటున్నారు.మూసీ బాధితులకు చంచల్గూడలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను స్థానిక ఓఎఓ ఎమ్మెల్యే బలాల తనిఖీ చేశారు. అక్కడ ప్రజలకు ఎలాంటి వసతులు కల్పించారన్న దానిపై ఆరా తీశారు. బాధితులందరికి అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి. అలా కాకుండా ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకునేది లేదంటున్నారు.బీఆర్ఎస్పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. అసలు కేటీఆర్, హరీష్రావుకు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఒక్కసారి నల్లగొండకు వచ్చి ఇక్కడి పరిస్థితులు చూడాలన్నారు. అవసరం లేకున్నా బీఆర్ఎస్ మల్లన్నసాగర్ కట్టిందన్నారు మంత్రి కోమటిరెడ్డి. మీకు గోదావరి నీళ్లు.. మాకు మూసీ నీళ్లా? అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా అంటే బీఆర్ఎస్కు ఎందుకంత కోపమో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ను ఓడించినందుకు నల్లగొండపై పగబట్టారని ఆరోపించారు.సో.. ఇప్పుడు మూసీ అంశం హైదరాబాద్ దాటి.. తెలంగాణ జిల్లాలకు వెళుతోంది. అయినా ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటోంది. కాని విపక్షాలు మాత్రం పేదలు ఇళ్లు కూల్చితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 14 మంది మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. నారాయణ్‌పూర్ లి దంతెవాడ సరిహద్దుల్లో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 14 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తాజాగా వెల్లడించారు. బస్తర్ రేంజ్‌లోని దంతెవాడ, నారాయణ్‌పూర్ ంంంంజిల్లాల సరిహద్దుల్లో ఉండే అబూజ్‌మడ్ దండకారణ్యంలో మావోయిస్టులు నక్కి ఉన్నట్లు పోలీసులకు ముందుగా సమాచారం అందింది. దీంతో భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోలు కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన సిబ్బంది ఎదురుకాల్పులకు దిగి.. 14 మంది మావోలను మట్టుబెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.

## బీహార్‌లో మళ్లీ చెడుతున్న బీజేపీ-జేడీయూ బంధం



బీహార్‌లో బీజేపీ, జేడీయూ కూటమి మధ్య మరోమారు మాటల యుద్ధం మొదలైంది. ఇరు పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనలతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. జేడీయూ నేత, మంత్రి జమాఖాన్.. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజయ్ అలోక్ విభేదిస్తూ కనిపించారు. కేంద్రమంత్రిగా, దాదాపు 19 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నితీశ్ కుమార్ ఈ దేశానికి ప్రధాని అవుతారని, ఆయనను ప్రధానిని చేయడంలో ప్రతిపక్షాలు కూడా మద్దతునిస్తాయని జమాఖాన్ పేర్కొన్నారు. నితీశ్ కుమార్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే కాంగ్రెస్‌తోపాటు అన్ని పార్టీలు మద్దతునిస్తాయని తెలిపారు. బీహార్ మాత్రమే కాకుండా దేశం మొత్తం ఆయన ప్రధాని కావాలని కోరుకుంటోందని చెప్పారు. ఆయన ప్రధాని అయితే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆయనకు కుటుంబ నేపథ్యం లేదని, ఆయనపై ఎలాంటి మచ్చలేదని చెప్పుకొచ్చారు.


### ప్రధాని కుర్చీ ఖాళీ లేదు

జమాఖాన్ చేసిన ఈ వ్యాఖ్యలు బీహార్‌లో కూటమి ప్రభుత్వం మధ్య విభేదాలకు కారణమయ్యాయి. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజయ్ అలోక్ మట్లాడుతూ ప్రధాని పదవి ప్రస్తుతం ఖాళీగా లేదని అన్నారు. హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాను ఇజ్రాయెల్ చంపినప్పటి నుంచి ప్రజలు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని చెప్పారు. జమాఖాన్ మంత్రి కాబట్టి నితీశ్‌ను ప్రధానిని చేసేందుకు కాంగ్రెస్ సహా ఇతర పార్టీలతో మాట్లాడాలని, వారికేం చెప్పాలో జమాఖాన్ కు నితీశ్ చెబుతారని పేర్కొన్నారు.

### బీజేపీ సంగతి జేడీయూకు అర్థమైంది

మరోవైపు, బీజేడీ, బీజేపీ మధ్య మాటల యుద్ధంపై ప్రతిపక్ష ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ స్పందించారు. నితీశ్‌ను సీఎం సీటు నుంచి దింపేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ విషయం జేడీయూకు అర్థమైంది కాబట్టే నితీశ్‌ను ప్రధాని చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ కనుక ఇలాంటి పిచ్చి ప్రయత్నం ఏదైనా చేస్తే కేంద్రంలో ఎన్డీయేకు ఇస్తున్న మద్దతును జేడీయూ ఉపసంహరించుకుంటుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి కుర్చీని డిమాండ్ చేయడానికి ముందు బీహార్‌లో నితీశ్‌ను రక్షించేందుకు జేడీయూ ప్రయత్నిస్తే మంచిదని హితవు పలికారు.

## షాంఘై సదస్సుకు పాక్ వెళ్తున్న జైశంకర్



**న్యూఢిల్లీ:** ఇస్లామాబాద్‌లో జరగనున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో పాల్గొనేందుకు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాకిస్థాన్ వెళ్తున్నారు. ఎస్‌సీఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ సమావేశాలు ఈనెల 15,16 తేదీల్లో జరుగనున్నాయి. ఈ సమావేశాలకు పాక్ నుంచి ఆహ్వానం అందినట్టు గత ఆగస్టు 30న ఒక ప్రకటనలో భారత్ ధ్రువీకరించింది. 2015 డిసెంబర్ అనంతరం భారత విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌కు వెళ్లడం ఇదే మొదటిసారి. దివంగత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ 2015లో ఆఫ్ఘనిస్థాన్‌లో కాన్ఫరెన్స్ కోసం ఇస్లామాబాద్‌లో పర్యటించారు.

ఎస్సీవో సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. పాక్ నుంచి ఆహ్వానం అందినట్లు ఆగస్ట్ 30న కేంద్రం ధృవీకరించింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎస్సీవో సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు ఆయా దేశాల మధ్య ఆర్థిక, సామాజిక-సంస్కృతిక, మానవతా సహకారంపై చర్చించనున్నారు. ఎస్సీఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ రొటేటింగ్ చైర్మన్‌షిప్ ఈసారి పాకిస్థాన్‌కు వచ్చింది. శిఖరాగ్ర సమావేశానికి ముందు మంత్రి వర్గ సమావేశం, ఎస్‌సీఓ సభ్య దేశాల మధ్య ఆర్థిక, సామాజిక సంస్కృతి, మానవతా సహాయంపై దృష్టి సారించేందుకు సీనియర్ అధికారుల సమావేశాలు జరుగనున్నాయి.

### ఎస్సీఓ ప్రారంభం ఇలా..

రష్యా, చైనా, క్రిజిగ్ రిపబ్లిక్, కజకిస్థా, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షులతో 2001లో షాంఘైలో జరిగిన సమావేశంలో ఎస్ఈఓ ఏర్పాటైంది. 2017లో ఇండియా, పాకిస్థాన్ శాశ్వత సభ్యులయ్యారు. గత జూలైలో ఎస్‌సీఓకు సదస్సుకు భారతదేశం ఆతిథ్యం ఇచ్చింది. వర్చువల్ మీట్ నిర్వహించింది. ఇందులో పాకిస్థాన్ ప్రధాని ప్రధానమంత్రి షెహబాజ్ షరీప్ పాల్గొన్నారు. ఇదే సమావేశంలో ఇరాన్‌కు శాశ్వత సభ్యత్వం ప్రకటించారు.

# గచ్చిబౌలిలోనే స్పోర్ట్స్ వర్సిటీ

-మొదటిపేజీ తరువాయి

చూడాలని అన్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీ ఉండాలని సీఎం అన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలను దృష్టిలో పెట్టుకొని అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దే రీతిలో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న అన్ని స్టేడియాలు, క్రీడా మైదానాలను స్పోర్ట్స్ వర్సిటీ పరిధిలోకే తీసుకురావాలన్నారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూ యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్‌లను ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు.

**అత్యుత్తమ విధానాలతో క్రీడా పాలసీ..**

వివిధ క్రీడల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అధికారులు ఈ లక్ష్యానికి అనుగుణంగా అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని ఆదేశించారు. క్రీడాకారుల రెగ్యులర్ చదువులకు ఆటంకం కలగకుండా ఉండాలన్నారు. మన ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను రప్పించి శిక్షణ అందజేయాలని సూచించారు. విదేశీ స్పోర్ట్స్ యూనివర్సిటీల సహకారం పొందేలా ఎంవోయూలు చేసుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాన్ని పాలసీలో పొందుపరచాలని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో పాటు వాళ్లకు ఇచ్చే ఉద్యోగాల విషయంలో కూడా స్పష్టత ఉండాలన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో 13 కోర్సులు ప్రారంభించాలని సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో పొందుపరిచారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో దీపం కాకా
జి.వెంకటస్వామికి సీఎం రేవంత్ నివాళి
సీఎం సహాయ నిధికి పలువురి విరాళం

కాకా అని పిలుచుకునే జి.వెంకటస్వామి పేద ప్రజల హృదయాల్లో దీపమై వెలిగారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా కాకా.. పేదల కోసం పని చేశారన్నారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లోనూ కాకా అలుపెరగని పోరాటం చేశారని, 1969లో కోసం జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఆయన నిలువ నీడలేని నిరుపేదలకు గూడు కల్పించాలని గుడిసెల పోరాటం చేసి కొన్ని వేల గుడిసెలు వేయించారని అన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి సహాయ నిధికి శుక్రవారం పలువురు విరాళాలు అందజేశారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు వి.సురేందర్‌రెడ్డి, ఎస్.ఎన్.రెడ్డి.. ముఖ్యమంత్రిని కలిసి రూ.1,01,75,000 చెక్కు అందజేశారు. వీరితోపాటు విన్స్ బయో ఉత్పత్తుల సీఈవో, ఎండీ సిద్ధార్థ డాగ, ఎస్.ఎన్ డాగ రూ.51 లక్షల చెక్కును, బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు తమ సంస్థ తరఫున రూ.25 లక్షలు, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు 25 లక్షలు, సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ఎండీ కేవీ సుబయ్య, డైరెక్టర్ సోమలింగం గౌడ్ 10 లక్షలు విరాళంగా అందించారు. కాగా, జీ మీడియా గ్రూపు సంస్థల చైర్మన్ సుభాషచంద్ర సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు.

రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉగ్రవాద నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించే సదస్సులో పాల్గొనేందుకు ఆయన వెళుతున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోనే రెండు రోజులపాటు సీఎం మకాం వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులనూ ఆయన కలవనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టానికిగాను కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు సాయం కోరడంతోపాటు వివిధ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరనున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కూడా సీఎం కలుస్తారని, మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, హైడ్రా కార్యకలాపాలు, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల దుమారం తదితర అంశాలపై వారితో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు.

# కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పార్టీ ముఖ్య నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో ఏళ్లు కార్యకర్తలు కష్టపడ్డారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారందరినీ గెలిపించే బాధ్యత పార్టీతోపాటు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు తీసుకుంటారని తెలిపారు. పనిచేసే కార్యకర్తలకు, నేతలకు ఏదో విధంగా పదవులు దక్కేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడపగడపకూ తీసుకెళ్లాలని, స్థానిక ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడాలని సూచించారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉండేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందనడానికి తానే ఉదాహరణ అని చెప్పారు.

ఒకప్పుడు కరాటే మాస్టర్‌గా పని చేసుకుంటున్న తనను.. డి.శ్రీనివాస్ తనను రాజకీయాల్లోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. తన రాజకీయ జీవితంలో పలు దఫాలు డీఎసను వ్యతిరేకించినా.. ఎప్పటికీ ఆయన్ను గురువుగానే భావిస్తానని తెలిపారు. తాను పీసీసీ అధ్యక్షుడిని అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు. ఈ అవకాశం కల్పించిన అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్ష పదవికి తనతోపాటు మధుయాష్కీ, లక్ష్మణ్‌కుమార్ పోటీ పడ్డారని, తనకు పదవి దక్కాక వారు కూడా తనకు శుభాకాంక్షలు తెలిపారని చెప్పారు. మూడేళ్ల క్రితం రేవంత్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా, తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినప్పుడు సమన్వయంతో పని చేశానని, ఇప్పుడూ అదే తీరులో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో మంచి మంత్రులు ఉన్నారని, కష్టమైనా.. పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తిరిగి చెల్లిస్తూనే.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. పార్టీ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 61శాతం దక్కేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. దేవుళ్లు, మతాల పేరిట కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని మహేశ్‌గౌడ్ గుర్తు చేశారు. మతాలు, కులాల పేరిట ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. పదేళ్లలో సామాన్య ప్రజల కోసం మోదీ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లపాటు పాలించిన కేసీఆర్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు.

**పార్టీ కోసం పని చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్**

సామాన్య కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకూ ఎదిగిన మహేశ్‌గౌడ్ జీవితాన్ని కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామని, త్వరలోనే పంటల బీమా పథకాన్ని తీసుకొస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దసరాలోపే ప్రతీ కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందిస్తామన్నారు. రేషన్‌తోపాటు అన్ని సంక్షేమ పథకాలకు ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తే తగిన గుర్తింపుతో పాటు అవకాశాలు వస్తాయని, దానికి మహేశ్‌గౌడే ఉదాహరణ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెసలో కష్టపడ్డ వారికి అవకాశాలు వస్తాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. మహేశ్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, తాను కలిసి ఎన్ఎసయూఐలో పని చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. ఏళ్ల తరబడి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన పోరాడామన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెసను గెలిపించాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇస్తామని భరోసాఇచ్చారు. కాగా, నిజామాబాద్‌కు వచ్చిన మంత్రి తుమ్మల.. మార్గమధ్యలో డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)గ్రామంలోని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లారు. మండవ కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. కాగా, మహేశ్‌గౌడ్ నిజామాబాద్ వెళ్లడంతో గాంధీభవన్‌లో నిర్వహించే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం వాయిదా పడింది. ప్రజలు, కార్యకర్తలు సోమవారం గాంధీభవన్‌కు వచ్చి విజ్ఞప్తులు అందించాలని టీపీసీసీ సూచించింది.

రైతుల సంక్షేమమే లక్ష్యం: మదన్‌మోహన్ రావు
టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌కు ఘన స్వాగతం

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. ఇందులో భాగంగానే రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్‌లో శుక్రవారం సదాశివనగర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సంధ్య నాయక్, వైస్ చైర్మన్‌గా జక్కుల రాజిరెడ్డితోపాటు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రైతుల పక్షాన పని చేయాలన్నారు. కాగా, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ తొలిసారి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కాగా, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎల్లారెడ్డి మునిసిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు. బీఆర్‌ఎసకు చెందిన 8మంది కౌన్సిలర్లు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరగా.. మునిసిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. మున్సిపల్ చైర్మన్‌గా పద్మ శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

# నిజామాబాద్‌లో బెర్త్ దక్కేది ఎవరికి

**నిజామాబాద్ :** కాంగ్రెస్ పాలిటిక్సే డిఫరెంట్. ఎవరు ఎప్పుడు ఏ పదవి రేసులో ఉంటారో..ఎవరిని ఎందుకు పదవులు వరిస్తాయో అర్థం కావు. ఇప్పుడు ఇందూరు హస్తం పార్టీ పాలిటిక్స్ కూడా అలాగే ఉన్నాయి. అమాత్యులవారు అనిపించుకోవాలని ఇద్దరు ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. ఒకరికి సీఎం మద్దతు ఉంటే.. మరొకరికి అధిష్టానం ఆశీస్సులు ఉన్నాయట.దాంతో ఇందూరు కాంగ్రెస్‌లో అమాత్య రేసు ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి సహ సీనియర్లు మాజీమంత్రికి జైకొడితే..ఢిల్లీ పెద్దలు మాత్రం జూనియర్‌కు సపోర్ట్ చేస్తున్నారట. రెండో విడత క్యాబినెట్ విస్తరణలో బెర్త్ దక్కుతుందని ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే అందులో సీనియర్ ఎమ్మెల్యే..జూనియర్ ఎమ్మెల్యే మధ్య మంత్రి పదవి కోసం టఫ్ ఫైట్ జరుగుతుంది. బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్ కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలుస్తోంది.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి బెర్త్ దాదాపుగా ఖరారైనప్పటికి..ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు తన పేరు పరిశీలించాలంటూ రాహుల్ టీంతో ఒత్తిడి చేయిస్తున్నారట. దీంతో సుదర్శన్ రెడ్డి పేరు ఖరారైనా..మదన్ మోహన్ ప్రయత్నాలతో ఆ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణ ఆలస్యానికి ఇదొక కారణంగా చెబుతున్నారట హస్తం పెద్దలు.మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మొదటి విడతలోనే తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారట. అయితే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని రాజకీయ పరిణామాలతో బ్రేక్ పడిందనే ఓపెన్ సీక్రెట్. నిజామాబాద్ హస్తం పార్టీలో సీనియర్‌గా ఉన్న మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారుడిగా నియమించారు సీఎం రేవంత్.మహేష్



కుమార్ గౌడ్‌కు పీసీసీ చీఫ్ పదవి దక్కింది. ఇక నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యేగా సీనియర్ కోటాలో సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తన సీనియారిటీని, సిన్సియారిటీని పరిగణనలోకి తీసుకోవాలంటున్నారట సుదర్శన్ రెడ్డి. అయితే ఆయన రెడ్డి సేవలను స్పీకర్‌గా వాడుకోవాలని అధిష్ఠానం భావించినా.. ఒప్పుకోలేదని తెలుస్తోంది. క్యాబినెట్ బెర్త్ కోసం పట్టుబట్టి ఓకే అనిపించుకున్నా..మదన్ మోహన్ పేరు తెరపైకి రావడంతో జస్ట్‌లో మిస్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. రాహుల్ టీమ్ మదన్ మోహన్ పేరును ప్రస్తావిస్తుంటే?రాష్ట్ర నాయకత్వం సుదర్శన్ రెడ్డికి మద్దతిస్తున్నారట.ఇక కాబోయే మంత్రినంటూ సుదర్శన్ రెడ్డి జిల్లాలో హడవుడి చేస్తున్నారట. ఎవరు పోటీకి వచ్చినా సీనియారిటికే ప్రాధాన్యత ఉంటుందని సుదర్శన్ రెడ్డి చెప్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి సర్ధి చెప్పారని ప్రచారం జరుగుతోంది. మదన్ మోహన్‌కు చీఫ్ విప్ ఆఫర్ చేశారట. దీంతో సుదర్శన్ రెడ్డి లైన్ క్లియర్ అయిందని అంటున్నారు. మొత్తానికి పెద్దాయన పంతం నెగ్గించుకుని రేవంత్ రెడ్డి టీమ్‌లో బెర్త్ దక్కించు కోబోతున్నారని ఖుష్‌లో సుదర్శన్ రెడ్డి వర్గీయులు.

## ముఖ్యమంత్రితో కేవీపీ ఢీ అంటే ఢీ

హైదరాబాద్, అక్టోబర్4 (నమస్తేతెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సై అంటే సై అన్నట్టుగానే వ్యవహరిస్తున్నారు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు! శుక్రవారం ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు, సుతిమెత్తని హెచ్చరికలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖాస్త్రం సంధించారు. కాంగ్రెస్ రాజకీయాల్లో తాను సీనియర్‌ను అని చాటుతూ, రేవంత్ తనకంటే జూనియర్ అని ఎత్తిపొడిచారు. కాంగ్రెస్ పట్ల తన నిబద్ధతను శంకిస్తున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. ఆ మాటకొస్తే.. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు రేవంత్‌రెడ్డి బ్రెయిన్‌చైల్డ్ కాదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే ఆ ఆలోచన రూపుదిద్దుకున్నదని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధామ్యాలను గుర్తెరగకుండా అప్పులు చేస్తున్నదని దెప్పిపొడిచారు. కంటోన్మెంట్‌లో గురువారం నిర్వహించిన డిజిటల్ ఫ్యామిలీ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ కూల్చివేతలు, హైడ్రాపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌సాగర్‌లో అక్రమంగా ఫాంహౌజ్‌లను నిర్మించుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు పేరును కూడా రేవంత్‌రెడ్డి ఉటంకించారు. ఈ నేపథ్యంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రేవంత్‌రెడ్డి వ్యవహారశైలిని, పాలనాపరమైన విధానాలను పరోక్షంగా ఎత్తిచూపిన ఆ లేఖ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**నా నిబద్ధత గురించి చెప్పుకోవడం బాధాకరం**

'ప్రస్తుత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కర్ణాటక గుల్బర్గా ప్రాంతంలో పార్టీ ప్రముఖ నాయకుడిగా ఉన్న సమయంలో దాదాపు 1970లోనే కాంగ్రెస్ పార్టీతో నా ప్రస్థానం ప్రారంభించాను' అని కేవీపీ తన లేఖలో పేర్కొన్నారు. తద్వారా పార్టీలో రేవంత్‌రెడ్డి తనకంటే చిన్నవాడని, చాలా తక్కువని అని చూపించే ప్రయత్నం చేశారు. 'కాంగ్రెస్‌లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. ప్రభుత్వం తీసుకునే ప్రతి కార్యక్రమాన్ని, పథకాన్ని త్రికరణశుద్ధిగా సమర్థిస్తాను. చిత్తశుద్ధితో అమలుచేయడానికి శాయశక్తులా కృషి చేస్తాను అని ఈరోజు ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రికి చెప్పవలసి రావడం బాధాకరమే అయినా తప్పడం లేదు' అని పేర్కొనడం ద్వారా తన నిబద్ధతను రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదనే విషయాన్ని కేవీపీ ఎత్తిచూపారని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కాంగ్రెస్‌కు అత్యంత ఇష్టమైన ప్రాజెక్ట్ అని, 2004లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి నిలిపారని పేర్కొనడం ద్వారా అది రేవంత్‌రెడ్డి బ్రెయిన్‌చైల్డ్ ప్రాజెక్టు కాదని, తన మిత్రుడు వైఎస్సే దానికి బీజం వేశారని పరోక్షంగా చెప్పుకొచ్చారు.

## ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే

-మొదటిపేజీ తరువాయి



రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చేయ్. రైతుల మీద మిత్తి పడుతున్నది. నువ్వు మాఫీ చెయ్యకుంటే పరిస్థితి ఏం కావాలి..? రెండు లక్షల రుణమాఫీ కాలేదని మహబూబాబాద్‌లో రవి ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రేవంత్ రెడ్డి కనిపించడం లేదా..? రైతుల కన్నీళ్లు చూస్తే రాతి గుండెలు కూడా కరుగుతాయి కానీ రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కరోనా సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆపి.. రైతులకు మాత్రం రైతుబంధు ఆపకుండా కేసీఆర్ నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది రైతు గుండె. అందుకే రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ చేశారు కేసీఆర్. అన్ని పంటలకు బోనస్ అని ఇప్పుడు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతాం. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నడు. పది నెలల్లో ఎన్ని ఇచ్చినవ్. కేసీఆర్ పరీక్షలు పెట్టిన 30,000 ఉద్యోగాలు తప్ప నువ్వు ఇచ్చిందేమీ లేదు. మిగిలిన రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు నింపుతావా..? డీఏలు ఇవ్వక ఉద్యోగులను మోసం చేసిండు. అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేసిండు. రైతులేవరు అధైర్య పడొద్దు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

**రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు అని తేలిపోయింది**

పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క - సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

## తెలంగాణకు కొత్త రైల్వే లైన్

**హైదరాబాద్ :** తెలంగాణలో కొత్త రైల్వే లైను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఒడిసాలోని మల్కన్ గిరి నుంచి తెలంగాణలోని భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఈ రైల్వే లైను నిర్మాణం కొనసాగుతుంది. మొత్తం 290 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒడిసా, తెలంగాణ, ఏపీ, జార్కండ్, చత్తీస్ గడ్ ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలను కలుపుతూ, సరకు రవాణాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ప్రాజెక్టుగా ఇది రూపుదాల్చనుంది. రూ.7383 కోట్లతో ఈ లైను నిర్మించేందకు తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు కూడా దీనివల్ల అత్యధిక ప్రాధాన్యం దక్కబోతోంది. 34 వంతెనలు వస్తాయి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు అనుసంధానం చేయడంతోపాటు మహానది కోల్డ్ ఫీల్డ్ నుంచి దక్షిణ భారతదేశంలోని విద్యుత్తు తయారీ ప్లాంట్లకు బొగ్గు సరఫరాను వేగంగా చేయడానికి మార్గం సుగమం అవుతుంది. అంతేకాకుండా ఇనుప ఖనిజం, అల్యూమినియం పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టువల్ల భారీ లబ్ధి చేకూరనుంది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సులభతరం అవుతుంది. ఈ మార్గంలో మొత్తం 34 పెద్ద వంతెనలతోపాటు 264 చిన్న వంతెనలు, 41 ఆర్వోబీలు, 76 ఆర్ యూబీలు నిర్మిస్తారు. భద్రాచలం వల్ల భారీ వంతెన నిర్మాణంలోకి వస్తుంది. ఖాజీపేట-విజయవాడ ప్రధాన మార్గానికి ఇది బ్రాంచ్ లైన్ అని చెప్పొచ్చు. తీర ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం తీర ప్రాంతంలో చెన్నై, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ మీదగా కోల్ కతా వరకు రైల్వే లైను ఉంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఈ వరంగల్ - భద్రాచలం - మల్కన్ గిరి - జయపూర్ - టిట్లాగఢ్ మార్గం ప్రత్యామ్నాయంగా ఉంటుంది. దీనివల్ల బస్తర్ నుంచి దక్షిణ భారతదేశానికి 124 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రాజమండ్రి, విశాఖపట్నం వంటి రద్దీ మార్గాలను దాటవేయడానికి అనువుగా ఉంటుంది.

# సాయి హర్ష మీద మరిన్ని ఆరోపణలు




**హైదరాబాద్, శుభ తెలంగాణ :** సోషల్ మీడియా ద్వారా గాని సినిమాల ద్వారా గాని ఫేమస్ అవుతున్నారు. అయితే వాళ్ళు ఫేమస్ అయి మంచి పొజిషన్ కి వచ్చిన వెంటనే చాలా రకాల కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా లేడీస్ ని ఇబ్బంది పెడుతున్నారంటు చాలా మంది సెలబ్రిటీల మీద పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అవుతున్నాయి. ఇక రీసెంట్ గా జానీ మాస్టర్ తన అసిస్టెంట్ ని శారీరకంగా వేధించాడంటూ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసింది. ఇక ప్రముఖ యూట్యూబర్ అయిన హర్ష సాయి కూడా ఒక అమ్మాయి ని వాడుకున్నాడు అంటూ ఆ అమ్మాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది?తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలా మంది కొత్త నటులు వాళ్ల ప్రతిభను చూపించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక ఇలాంటి సందర్భంలోనే మరి కొంతమంది నటులు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పుడిప్పుడే తమను తాము ప్రూవ్ చేసుకోవాలని ఇక ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇక ఇప్పటివరకు చాలామంది నటులు, నటీమణులు ఇండస్ట్రీ మీద ఉన్న ఇంట్రెస్ట్ తో ఇక్కడికి వచ్చి వరుస సినిమాలు చేస్తున్నారు? ఇక ఇదిలా ఉంటే ప్రముఖ యూట్యూబర్ గా పేరు గాంచిన హర్ష సాయి గురించి మనందరికి తెలిసిందే. ఇక రీసెంట్ గా ఈయన ఒక అమ్మాయిని లైంగికంగా వేధిస్తున్నాడు అని ఆమె హర్ష సాయి పైన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసింది. ఇక ప్రస్తుతం ఆమెను హర్ష స్థాయి అనుచరులు సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన పదజాలంతో చాలా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆమె సైబరాబాద్ క్రైమ్ లో తెలియజేసింది. ఇక అలాగే తనను ఇబ్బంది పెడుతున్న కొంతమంది వ్యక్తుల యొక్క స్క్రీన్ షాట్లని పోలీసులకు సబ్మిట్ చేస్తూ వాళ్ల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని కోరింది. ఇక దీనికంతటికీ హర్ష సాయి కారణమని ఆయన వెనుక నుండి అందర్ని ఉసిగొలిపి తనని ఇబ్బంది పెట్టేలా చేస్తున్నాడు అంటూ ఆమె ఆ ఫిర్యాదులో తెలియజేసింది ఇప్పుడు హర్ష సాయి మీద వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అనేది తెలియాలంటే మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే. ఇక మొత్తానికైతే ఆయన చాలా రోజుల పాటు యూట్యూబర్ గా చాలా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయినప్పటికీ ఆయన మీద ప్రతి ఒక్కరికి చాలా ఇంట్రెస్ట్ అయితే కలిగింది. దీంతో ఆయన 'మెగా లో డాన్' అనే ఒక సినిమాని కూడా తన స్వీయ దర్శకత్వంలో చేయడానికి సిద్ధమయ్యాడు. ఇక దానికి సంబంధించిన ఒక చిన్న టీజర్ ని కూడా రిలీజ్ చేసిన విషయం మనకు తెలిసిందే. ఇక అప్పటినుంచి ఇప్పటివరకు ఆ సినిమాకు సంబంధించిన ప్రస్తావన ఏది బయటికి రాకపోయినప్పటికీ కొంతమంది అమ్మాయిలు మాత్రం హర్ష సాయి తమను శారీరకంగా వేధిస్తున్నాడు అనే ఆరోపణలైతే వస్తున్నాయి. ఇక అందులో ఒక అమ్మాయి ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం వల్ల హర్ష సాయి మరొకసారి వార్తల్లో నిలవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది. ఇక మొత్తానికైతే ఆయన చేసే సినిమా మీద ప్రతి ప్రేక్షకుడు అటెన్షన్ తో ఉన్నప్పటికీ మధ్యలో ఇలాంటివి జరగడం వల్ల ఆయన మీద ఉన్న ఇంప్రెషన్ అయితే పోతుంది. మరి ఈ కేసులో ఆయన తప్పేమీ లేదని నిరూపించుకుంటాడా లేదంటే మిస్టేక్ చేశానని ఒప్పుకుంటాడా అనేది తెలియాల్సిన అవసరం అయితే ఉంది..

# మంత్రుల వ్యాఖ్యలే గందరగోళంగా ఉన్నాయి

**హామీల అమలు ఓ స్త్రీ రేపురా అన్నట్లుంది**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**




**జగిత్యాల/పెగడపెల్లి , శుభ తెలంగాణ :** రుణమాఫీ లెక్కలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన బిజెపి నేతలకు అర్థం కావడం లేదని, దీక్షల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నారని రైతులను గందరగోళ పరుస్తున్నారని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హామీల అమలుపై మంత్రుల వ్యాఖ్యలు ఓ స్త్రీ రేపు రా అన్నట్లు ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రుల మధ్య సమన్వయం లేక ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతూ రుణమాఫీ పై రైతులను గందరగోళపరుస్తున్నారని అన్నారు. ఒక మంత్రి మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేశామంటే మరో మంత్రి సగం సగం మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని మిగతా వారికి కూడా త్వరలోనే చేస్తామని ప్రకటన చేయడం మంత్రుల స్థాయి దిగజార్చుకోవడమేనని అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయమని ప్రజల పక్షాన నిలదీస్తే బిజెపి నేతలపై విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. రభి పంట కోతకు వచ్చిన ఇంతవరకు రైతు భరోసా ఎందుకు రైతుల ఖాతాలో జమ చేయలేదని కౌలు రైతులకు పన్నెండు వేల రూపాయలు ఎందుకు ఇవ్వలేదని వడ్లకు క్వింటాలకు గత ఖరీఫ్ పంట నుండే 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తాము అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సన్నరకం వడ్లను వ్యాపారులు మూడువేల పైచిలుకు కొనుగోలు చేస్తే ప్రభుత్వం 2800 చెల్లిస్తే రైతులను ముంచినట్లు అవుతుందా తేల్చినట్లు అవుతుందా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు తేల్చుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు...

# జడ్పీ స్కూల్ పాత భవనంలో మోడల్ వన్ సైన్స్ సెంటర్



**రాజన్న సిరిసిల్ల, శుభ తెలంగాణ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనంలో న అత్యున్నత స్థాయి సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సైన్స్ ఫోరం జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ సెంటర్ ఆవశ్యకత, సైన్స్ సెంటర్ ఏ విధంగా రూపొందించాలి. సైన్స్ సెంటర్లో ఉండాల్సిన అంశాలు, వివిధ రకాల సలహాలు, సూచనలు చేశారు. సైన్స్ సెంటర్లో ఉండే ప్రాజెక్టు వర్కింగ్ మోడల్ గా ఉండాలని, సైన్సు సెంటర్ అనేది పాఠశాల స్థాయికి, కళాశాల స్థాయికి, సమాజం నుంచి వచ్చే ప్రతి పౌరులు నేర్చుకునే విధంగా సైన్స్ సెంటర్ ఉండాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల వారు సైన్స్ సెంటర్ ను సందర్శించే విధంగా ఉండాలని, చదువుకోని వారికిసైతం విషయ అవగాహన పెంపొందే విదంగా ఉండాలి. సైన్స్ సెంటర్ ను సందర్శిస్తే కొత్త శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉండాలని సూచించారు. అత్యాధునిక పద్ధతిలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలగలుపుకుని ఒక మాడల్ సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. దీనికోసం వివిద ప్రాంతాలలో వివిద రకాల సైన్స్ మ్యూజియంలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒక నివేదిక ప్రకారం మాడల్ వన్ సైన్స్ సెంటర్ తయారికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, భౌతిక శాస్త్రం ఫోరం, జీవశాస్త్ర ఫోరం, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం

**వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్..**



**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ సంచాల కులు: సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుప త్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లతో కలిసి సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య కళాశాల, తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు , ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల లభ్యత తదితర వివరాలను సంచాలకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు. సి సెక్షన్ ఆపరేషన్లను నియంత్రించడంలో గతంతో పోలిస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇదే విధానంతో ముందుకు పోవాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారుజిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ అమ్మలకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలోని వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మంజూరైన స్టాఫ్, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాఫ్ ఖాళీలు మొదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సంచాలకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ లను నిశ్చితంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయబణ, పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు బాలికలపై ఐదుగురు యువకుల అత్యాచారం

హైదరాబాద్, **శుభ తెలంగాణ** : తెలంగాణలో దారుణం జరిగింది. పునారావాస కేంద్రం నుంచి పారిపోయిన ఇద్దరు బాలికలపై ఐదుగురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో బాలికల కోసం ఓ ప్రైవేట్ సంస్థ పునరావాస కేంద్రం నిర్వహిస్తోంది. జనగామ ప్రాంతానికి చెందిన బాలిక (14) మూడు నెలల నుంచి, మల్కాజిగిరికి చెందిన బాలిక (15) సెప్టెంబర్ 18 నుంచి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. ఇద్దరికీ తల్లిదండ్రులున్నా వేర్వేరు కారణాలతో అక్కడ చేర్పించారు. అయితే, కేంద్రంలో బాలికల మధ్య స్నేహం కుదిరి అక్కడి నుంచి వెళ్లిపోవాలని పథకం వేశారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 24న కిటికీ నుంచి దూకి పారిపోయారు. విషయం తెలుసుకున్న నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సైదాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇద్దరు బాలికలు గత నెల 24వ తేదీన రాత్రి 8 గంటలకు జనగామ చేరుకున్నారు. బాలికల్లో ఒకరు బస్టాండ్ సమీపంలో ఉన్న పాన్ షాప్ నిర్వాహకుడు సాయిదీప్ దగ్గర ఫోన్ తీసుకుని తనకు పరిచయమున్న నాగరాజుకు ఫోన్ చేసింది. అతను వచ్చి ఆశ్రయం కల్పిస్తానంటూ తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బస్టాండ్ దగ్గరే ఒంటరిగా ఉన్న మరో బాలికను గమనించిన సాయిదీప్.. ఆశ్రయం కల్పిస్తానని పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లాడు. అక్కడ సాయిదీప్, బేకరీ నిర్వాహకుడు రాజు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తాను తీసుకెళ్లిన బాలికను నాగరాజు 25వ తేదీన ఉదయం తీసుకొచ్చి బస్టాండ్ వద్దే వదిలేశాడు. బాలికల విషయం తెలుసుకున్న సాయిదీప్, రాజుల స్నేహితులు అఖిల్, రోహిత్‌లు హైదరాబాద్ తీసుకెళ్తామంటూ.. కారులో వేర్వేరు ప్రాంతాల్లో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడి తిరిగి బస్టాండ్ దగ్గరే వదిలిపెట్టారు. పోలీసులకు ఈ బాలికలు కనిపించడంతో అదే రోజు సైదాబాద్ తీసుకొచ్చి పునరావాస కేంద్రంలో అప్పగించారు. వారు భరోసా కేంద్ర నిపుణులను పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించగా.. బాలికలు తమపై లైంగిక దాడి జరిగిందని తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐదుగురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## గ్రూప్ 4 ఫలితాలు విడుదల చేయండి

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** తెలంగాణ గ్రూప్ 4 పరీక్ష తుది ఫలితాలను తక్షణమే ప్రకటించాలని అక్టోబరు 3న నాంపల్లిలోని టీజీపీఎస్సీ, గాంధీభవన్‌ల వద్ద నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. ఫలితాలు ప్రకటించి, వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. గ్రూప్-4 నియామకాలిచ్చి మా జీవితాల్లో వెలుగులు నింపండి.. అంటూ వందల మంది అభ్యర్థులు నినాదాలు చేశారు. వందలాది మంది నిరుద్యోగులు టీజీపీఎస్సీ కార్యాలయం వైపుకు దూసుకు రావడంతో హుటాహుటీన పోలీసు బలగాలు వారిని అడ్డుకున్నాయి. అనంతరం వారంతా గాంధీభవన్ వైపు వెళ్లారు. అక్కడ పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రూప్ 4 పోస్టులకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తయి రెండు నెలలైనా ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దసరా కానుకగా తుది ఫలితాలు ప్రకటించాలని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే అక్కడికి కూడా వచ్చిన పోలీసులను కొందరు అభ్యర్థులను అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా మొత్తం 8,180 గ్రూప్ 4 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. 1:3 నిష్పత్తిలో జనరల్ మెరిట్ జాబితాను విడుదల చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా పూర్తి చేశారు. అయితే ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకపోవడంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారించిన న్యాయస్థానం గ్రూప్-4 పోస్టుల తుది ఫలితాలు హైకోర్టు తీర్పుకు లోబడి ఉండాలని ఆదేశించింది.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బంధిగా నమోదు చేయాలి**

**జగిత్యాల జిల్లాలో పర్యటించిన హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ ఆర్.వి. కర్ణన్**



**జగిత్యాల, శుభ తెలంగాణ :** రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జగిత్యాల జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ చెత్తను ఎక్కడికి తరలిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ మరియు రూరల్ మండలం అంతర్గాం ఓడ్డెర కాలనీ జరుగుతున్న సర్వేలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో అధికారులతో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ, కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా పకడ్బంధిగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ సమియుద్దీన్, తహసిల్దార్, ఎంపీడీవో మాత శిశు వు ఆస్పత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బస్ స్టాప్‌లో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**




**నిజామాబాద్, శుభ తెలంగాణ :** నిజామాబాద్ రీజియన్ లో 13 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ధనుపాల్ సూర్య నారాయణ, భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మేయర్, ఆర్టీసి ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

తరువాత అయన ఎమ్మెల్యేలతోపాటు బస్సులో ప్రయాణించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ఆర్టీసి గత 10 సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనకుండా ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకుండా ఒక రిటైర్డు ఈడి నీ పెట్టీ ఆర్టీసి ఉనికి కే ప్రమాదం తెచ్చే ప్రయత్నం చేశారు. ఆర్టీసీలో 94 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 3500 కోట్ల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారు. ఆర్టీసి తెలంగాణ ప్రజా పాలన లో మహ లక్ష్మి రూపంలో వచ్చిన అదృష్ట లక్ష్మి. నష్టాల రూపంలో ఉన్న ఆర్టీసి లాభాల రూపంలోకి తీసుకొచ్చి పీఆర్సీ బకాయిలు తీర్చింది. మహా లక్ష్మి పథకం విజయవంతం అయింది అంటే ఆర్టీసి ఉద్యోగులు నిరంతరం శ్రమించడం. రాఖీ పౌర్ణమి రోజు గతంలో ఎప్పుడు లేని విధంగా మహిళలు ప్రయాణం చేశారు. నిజామాబాద్ లో 67 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించుకున్నం. 13 బస్సులు ప్రారంభించుకున్నం. వారం రోజుల్లో మిగిలిన బస్సులు వస్తాయి. నిజామాబాద్ లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొచ్చాం. కారుణ్య నియామకాలు చేపట్టి ఆర్టీసీని ముందుకు తీసుకుపోతున్నం. ఆర్టీసి కి ప్రజల సహకారం ఎంతో ఉంది. గ్రామ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. మరిన్ని కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం. అందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలని అన్నారు

# మొదటిరోజు విజయవంతమైన నైపుణ్య అభివృద్ధి శిక్షణ






**ఖమ్మం , శుభ తెలంగాణ :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యం లో, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ మరియు ఫిష రీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో "ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ మరియు క్షేత్రస్థాయి సందర్శన" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది .ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా, సహకార సంఘాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీని యర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ "మత్స రంగంలో ప్రస్తుతం అవలంబిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలం గాణ మత్స్యకారులందరూ సద్వి నియోగపరుచు కోగలరని కోరారు. అదేవిధంగా చేపల మేత తయారీలో వాడే వివిధ రకాల ముడి పదార్థాల గురించి క్లుప్తంగా వివరించి వారి యొక్క చేతుల మీదుగా క్షేత్రస్థాయిలో చేపల కోసం వాడే మేతను తయారు చేయించారు. అదేవిధంగా బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదే శంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలం గాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు మరియు చేపల బ్రీడింగ్ కోసం వాడే వివిధ రకా లైన హార్మోన్ల గురించి వివరించి వారి చేతుల మీదుగా చేపలకు ఇంజక్షన్స్ చేపించారు. అదే విధంగా చేపల చెరువులలో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాల యొక్క లాభనష్టాల గురించి మరియు వాటి యొక్క వాడే మోతాదుల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా చేపల చెరువులలో వివిధ రసాయనాలను చల్లించారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కి ఘన స్వాగతం

**కామారెడ్డి, , శుభ తెలంగాణ** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తన సొంత జిల్లాకు వచ్చారు. ఈ క్రమంలో కామారెడ్డి నియోజక వర్గంలోని బిక్నూర్ టోల్గేట్ వద్ద ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు మహేష్ కుమార్ వెంట ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు డీసీసీభారీ స్వాగత ఏర్పాట్లు చేయడంతో పాటు భారీ సభకు ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ మరియు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి ఒక కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు ఈ స్థాయి పదవి రావడం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాయి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ పథకాలను అమలు చేయడంలో విజయం సాధించడం ద్వారా గ్రామస్థాయి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించ బోతుంది అని అన్నారు అలాగే ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుండి డి .శ్రీనివాస్ గారి తర్వాత తిరిగి మహేష్ కుమార్ గారి కి పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టే అవకాశం వచ్చింది అప్పుడు డి శ్రీనివాస్ అధ్యక్షా తన రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ఇప్పుడు అదే విధంగా మహేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో కూడా ఆ రికార్డును బద్దలు కొట్టాలి ఆ విధంగా కార్యకర్తలు పనిచేయాలి అని అన్నారు ఇప్పటివరకు కార్యకర్తలు పనిచేసి అధికారంలోకి తీసుకువచ్చారు ఇప్పుడు నాయకులు కార్యకర్త కోసం కష్టపడి వారిని పదవుల్లోకి తీసుకువస్తాం కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత బలం ఎవరిఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదు ఇప్పుడు మాకు కార్యకర్తలకు సేవ చేసే అవకాశం వస్తుంది వారిని స్థానిక ఎన్నికల్లో గెలిపించుకుంటాం అని అంటారు ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే దాన్ని నెరవేరుస్తుంది రైతుల రుణమాఫీ చేస్తామన్నం ఎవరు కూడా అనుమానాలు పెట్టుకోవద్దు. ప్రతి ఒక్కరికి రెండు లక్షల వరకు ఉన్న రుణమాఫీ జరిగి తీరుతుంది రెండు లక్షల పైన ఉన్నవారికి రెండు లక్షల రూపాయలు జరుగుతుంది త్వరలో రైతు భరోసా కూడా అందిస్తాం సన్నబడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తాం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో డిజిటల్ కార్డు అందిస్తాం దాని



ద్వారానే హెల్త్ కార్డు మరియు రేషన్ అన్ని సదుపాయాలు దాంట్లోనే పొందుపరుస్తాం అని అంటారు. ఈ సందర్భంగా వారికి కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ క్షమాపణలు చెప్పి తీరాలి

**హుజూర్ నగర్ , శుభ తెలంగాణ :** మంత్రి కొండా సురేఖ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పి తీరాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ నుంచి బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదే నరసయ్యతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బడుగు బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్య వహిస్తున్న మంత్రి కొండా సురేఖకు మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని, మంత్రి కొండా సురేఖ తనపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోలింగ్ ను చూసి వ్యక్తిగత హనన ద్వారా అసహనంతో చేసిన వ్యాఖ్యలలోని



కఠినత్వాన్ని గుర్తించి తన వ్యాఖ్యల ను ఉపసంహరించుకున్నప్పటికీ స్త్రీ ఔన్నత్యాన్ని ఎన్నడూ గుర్తించని కొంతమంది సెలబ్రిటీలు ప్రేరేపిత చర్యల ద్వారా మానసిక దాడులకు పూనుకోవడం హేయమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు.. మంత్రి కొండా సురేఖ పై పెరుగుతున్న ముప్పేట దాడిని ఎదుర్కొనేందుకు బీసీ శ్రేణులు ఆమెకు రక్షణ కవచంగా నిలుచుంటాయని, ఆయన తెలిపారు. సినీ నటి సమంతపై చేసిన వ్యాఖ్యలకు ఆమె కుటుంబం బాధపడితే తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటామని ఇప్పటికే మంత్రి కొండా సురేఖ ప్రకటించిన తర్వాత కూడా దీనిని రాద్ధాంతం చేయడం తగదని, కొండా సురేఖను తోబుట్టువులా భావించి బిజెపి ఎంపీ రఘునందన్ నూలుదండ వేసిన సంఘటనను బిఆర్ఎస్ శ్రేణులే ట్రోల్ చేసి ఆమెను అవమానించిన సందర్భంగా మాత్రమే ఇంత రాద్ధాంతం జరిగిందని, అందువల్ల బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం, మంత్రి కొండా సురేఖకు భేషరతుగా క్షమాపణ చెప్పి ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని ఆయన హితవు పలికారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**హాజరైన డిఎస్పీ రవీందర్ రెడ్డి**
**సిఐ సతీష్ కుమార్**





**అక్టోబర్ 4 భద్రాద్రి కొత్తగూడెం , శుభ తెలంగాణ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణు గూరు స్టేడియంలో కీర్తిశేషులు గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా, గంట్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెం ట్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా సంతోషకరమని యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఇటువంటి స్పోర్ట్స్ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని క్రీడలు ఆడడం వలన మనిషికి మానసిక ఒత్తులు లేకుండా ఆనందంగా ఉల్లాసంగా ఉంటారు అని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని వాటిని స్నేహభావంతో తీసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది క్రీడాకారులకు ఉపయోగ పడుతున్న మణుగూరు గ్రౌండ్ డెవలప్మెంట్ గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు సింగరేణి జిఎం దృష్టికి తీసుకు వెళ్లి గ్రౌండ్ డెవలప్ చేయడం లో నపూర్తి సహకారం ఉంటుంది అని తెలియ చేసారు గట్ల రాంబాబు తండ్రి గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా క్రీడలు నిర్వహించిన్న రాంబాబుగారి కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలియ చేసారు రాంబాబు మన మణుగూరు పోలీస్ స్టేషన్లో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా ఒక మంచి ఆఫీసర్ గా ఒక మంచి పేరు తెచ్చుకున్నారు అని పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తూ ఒక మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వున్నారు అని తెలియచేసారు అనంతరం పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డి.ఎస్.పి, మణుగూరు సీఐ క్రికెట్ అడి ఇరు జెట్లకు అల్ ది బెస్ట్ తెలియ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిఐ సతీష్ కుమార్, మణుగూరు మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ క్రాస్ రోడ్‌లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

**పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్**



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 4 , శుభ తెలంగాణ** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఖమ్మం రూరల్ ఏం ఆర్ ఓ ని మరియు ఖమ్మం రూరల్ ఎం డి ఓ లను కలిసి 5000 జనాభా మరియు 3750 మంది ఓటర్లు ఉన్న వరంగల్ క్రాస్ రోడ్ కు స్మశాన వాటిక లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. వర్ష కాలం లో ఖననం చేయాలంటే విపరీ తమైన బూడద మరియు రోడ్ల సమస్య ఉందని వారు తెలిపారు.ఎవరైనా చనిపోతే కనసం చేయుటకు యెదులపురం సుమారు 3 కిలోమీటర్లు, కాల్వడ్డు సుమారు 5 కిలో మీటర్లు వెళ్ళాల్సి వస్తుంది అని పేద ప్రజలు పడుతున్న ఇబ్బం దులు మరియు బాధల గురించి ఏం ఆర్ ఓ మరియు ఏం డి ఓ లకు వివరించడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఖమ్మం ఆర్ డి ఓ మరియు కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాము అని హామి ఇవ్వడం జరిగింది.ఈ యొక్క విషయమై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివా సరెడ్డి ద్రుష్టి కి కూడా తీసుకెళ్తామని పాలేరు నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ తెలుపడం జరిగింది. వీరితో పాటు స్థానిక నాయకులు వెంపటీ.రవి, ఎన్ పి చారి, శేష్ రెడ్డి,భుజంగరావు పాల్గొన్నారు.

## సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎంపీ సురేష్ షెట్కార్**





**కామారెడ్డి, అక్టోబర్ 04, శుభ తెలంగాణ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజ కవర్గం సదాశివనగర్ మండలం మార?ల్ గ్రామ బైపాస్ నందు గల అశోక ఫంక్షన్ హాల్ నందు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు ఎంపీ సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం జరిగింది. సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సంగ్య నాయక్ మరియు వైస్ చైర్మన్ గా జక్కుల రాజిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు వారితో పాటు సదాశివనగర్, తాడ్వాయి, రాజంపేట రామారెడ్డి, మండలాలకు చెందిన నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## లెనిన్ నగర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమం



**అక్టోబర్ 4 భద్రాద్రి కొత్తగూడెం , శుభ తెలంగాణ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లెనిన్ నగర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య ప్రారంభించారు ఏరియాలో ఉన్నటువంటి నివాసాలకు వెళ్లి వివరాలను సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య మాట్లాడుతూ గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇల్లు పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయని రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కార్డు ప్రతి కుటుంబం పొందాలని రేషన్ కార్డు ఉన్నవాళ్లు లేని వాళ్ళు సర్వే అధికారులకు మీ పూర్తి వివరాలు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ శ్రీను మున్సిపల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, పినపాక ఆర్ ఐ టు ఆప్కా రమేష్, కాంగ్రెస్ నాయకుడు కొర్లకుంట అప్పారావు, సి.పి.ఐ పార్టీ నాయకుడు రమేష్ ,గండూరి రవి కిరణ్ పాల్గొన్నారు.

## నిజామాబాద్ బస్ స్టాప్‌లో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**

**నిజామాబాద్ :** నిజామాబాద్ రీజియన్ లో 13 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ధనుపాల్ సూర్య నారాయణ, భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మేయర్, ఆర్టీసి ఉన్నతాధికారులు పాల్గోన్నారు. తరువాత అయన ఎమ్మెల్యేలతోపాటు బస్సులో ప్రయాణించారు.

# తరచుగా కేక్‌లు తింటున్నారా.. క్యాన్సర్‌ను కోరి తెచ్చుకున్నట్లే!




స్వీట్‌గా ఉండే కేక్‌లు అంటే చాలామంది ఇష్టంగా తింటారు. చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా వీటిని తినడానికి ఇష్టపడతారు. ఏదైనా ఫంక్షన్, చిన్న సెలబ్రేషన్, బర్త్ డే ఇలా ఉంటే తప్పకుండా కేక్ కట్ చేస్తారు. బేకరీకి వెళ్లిన కూడా కేక్‌లు తినడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అయితే అధికంగా స్వీట్, ఆయిల్ వంటివి చేసి తయారు చేస్తారు. వీటిని తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతుంటారు. కానీ ఆ మాటలు అన్ని పక్కన పెట్టి తినేస్తారు. వీటిని శుభ్రం పాటించకుండా.. నాణ్యత లేని పదార్థాలతో తయారు చేస్తారు. ఆ తర్వాత ఎక్కువ రోజులు వీటిని షాప్‌లో ఉంచుతారు. మనం తినే కేక్ టేస్టీ ఉంటుంది. కానీ అది ఎన్ని రోజుల కిందట తయారు చేసి పెడతారో తెలియదు. అయితే కేక్‌లను తినడం వల్ల క్యాన్సర్ వస్తుందని కర్ణాటక ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఆ రాష్ట్రంలో తయారు చేసే కేక్‌లలో పరీక్షలు నిర్వహించగా మొత్తం 12 రకాల క్యాన్సర్లు ఉన్నాయని హెచ్చరించింది. పిల్లలకు అయితే అసలు కేక్ ఇవ్వద్దని చెబుతున్నారు. ఇందులోని మైదా, నాణ్యత లేని పదార్థాలతో తయారు చేయడం వల్ల పిల్లలు చిన్నప్పటి నుంచే ఎన్నో రకాల అనారోగ్య సమస్యల బారిన పడతారని అంటున్నారు. కేక్‌లో సాధారణంగా స్వీట్ ఎక్కువగా ఉంటుంది. చక్కెర కాకుండా ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్‌ను కూడా వాడుతుంటారు. వీటివల్ల కొందరు అధికంగా బరువు పెరుగుతారు. కేక్‌లు తినడానికి రుచిగా ఉంటాయి. కానీ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే కేక్‌లలో వాడే స్వీటెనర్లలో నియోటామ్ను అనేది ఎక్కువగా వాడుతుంటారు. ఇవి ఇతర దేశాల్లో ఎక్కువగా దొరుకుతాయి. వీటిని వాడటం వల్ల శరీరంపై విషప్రభావాలు చూపిస్తుందని నిపుణులు అంటున్నారు. వీటితో పాటు గట్లో అని స్వీట్‌నర్ కూడా ఆరోగ్యానికి ప్రమాదమే. వీటిని కొందరు అక్రమంగా తయారు చేసి అభివృద్ధి చేస్తుంటారు. వీటిని బేకరీ పదార్థాలకు ఎక్కువగా వాడుతుంటారు. ఇలాంటి వాటిని కేక్‌లలో వాడటం వల్ల క్యాన్సర్ ఇంకా ప్రమాదమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చక్కెరకు బదులు స్వీటెనర్లు సాచరిన్, సుక్రలోజ్ వంటివి వాడటం వల్ల ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని వైద్యులు అంటున్నారు. ఇవి గుండె మీద ప్రభావం చూపిస్తాయి. గుండె ప్రమాదాలు వచ్చేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ స్వీటెనర్లు చక్కెర కంటే వెయ్యి రెట్లు అధికంగా తియ్యగా ఉంటాయి. వీటివల్ల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు ఇది మరణానికి కూడా దారితీస్తుందని అంటున్నారు. కాబట్టి కేక్, బేకరి ఐటెమ్స్‌కి కాస్త దూరంగా ఉండండి.

# ఈ మూలికలు తీసుకుంటే ప్రమాదకర వ్యాధి సైతం పరార్..



శరీరంలో అదనపు కేలరీలు చేరడం వల్ల, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. వైద్య భాషలో దీనిని హెపాటిక్ స్టీటోసిస్ అంటే ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు.నేటి కాలంలో చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా సాధారణమైనదిగా మారుతోంది. మధుమేహం, స్థూలకాయంతో బాధపడేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ చికిత్స వ్యాధి దశపై ఆధారపడి ఉంటుంది. ఫ్యాటీ లివర్.. మూడు దశలను కలిగి ఉంటుంది - గ్రేడ్ 1- హెపాటిక్ స్టీటోసిస్, గ్రేడ్ 2- నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, గ్రేడ్ 3- సిర్రోసిస్.. గ్రేడ్ 1 అనేది కాలేయంలో కొవ్వు చేరడం ప్రారంభ దశ. ఇందులో 5-33 శాతం కొవ్వు కాలేయంలో పేరుకుపోతుంది. ఇందులో ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనిపించవు. ఈ దశ చాలా తీవ్రమైనది కానప్పటికీ, మీరు కాలేయంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్న సంకేతం. ఇంటి నివారణల ద్వారా కూడా దీనిని పూర్తిగా తిప్పికొట్టవచ్చు.. అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యకు కొన్ని ఆయుర్వేద చిట్కాలతో చెక్ పెట్టవచ్చు.. ముఖ్యంగా జీవనశైలిలో మార్పులతోపాటు.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలను పాటిస్తే.. కొవ్వు కాలేయ వ్యాధిని నివారించవచ్చు.. ఆయుర్వేదం ప్రకారం.. మీకు గ్రేడ్ 1 ఫ్యాటీ లివర్ ఉంటే, ఈ మూలికలు దాని పెరుగుదలను ఆపడంలో, పూర్తిగా నయం చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగ: తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. వీటి కారణంగా, ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాలేయ పనితీరును ప్రభావితం చేసే వ్యాధులకు తిప్పతీగ ఆకులు ఇమ్యునోమోడ్యులేటర్‌గా పనిచేస్తాయి.. రోజూ అర టీస్పూన్ తిప్పతీగ పౌడర్‌ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి: భారతీయ వంటగదిలో ఉపయోగించే ఈ మసాలా నిజానికి ఆయుర్వేదంలో ఉపయోగించే మూలిక. ఇందులో అల్లిసిన్, సెలీనియం ఉన్నాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడానికి ఎంజైమ్‌లను సక్రియం చేయడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కొవ్వు కాలేయంలో సహాయకరంగా ఉంటుంది. త్రిఫల: కొవ్వు కాలేయ వ్యాధిలో త్రిఫల వినియోగం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.. కాలేయాన్ని శుభ్రపరిచే.. నిర్విషీకరణ చేసే సామర్థ్యం ఉసిరి, కరక్కాయ, తానికాయల మిశ్రమానికి ఉంది.. అటువంటి పరిస్థితిలో కొవ్వు కాలేయాన్ని నివారించేందుకు మీరు రోజూ అర టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు.

# పొగేగా అనుకుంటే ప్రాణాలు తీస్తుంది..



వర్షాకాలం మొదలైంది.. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.. ముఖ్యంగా వర్షాకాలం దోమలకు సరైన సంతానోత్పత్తి సమయంగా పరిగణిస్తారు. దోమలు విజృంభిస్తుంటాయి.. అటువంటి పరిస్థితిలో మీరు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా జ్వరం బారిన పడే ప్రమాదం ఉంది. దోమ కాటుతోనే ఇలాంటి వ్యాధులు ప్రబలుతాయి.. ఈ సీజనల్ జ్వరాలను, సమస్యలను నివారించడానికి మనం అనేక చర్యలు తీసుకుంటాము.. ముఖ్యంగా దోమలను నియంత్రించేందుకు.. ఇంట్లో నుంచి తరిమికొట్టేందుకు పలు చిట్కాలను అవలంభిస్తుంటారు.. వాటిలో ఒకటి దోమల కాయిల్స్ కాల్చడం.. దాని నుంచి వెలువడే పొగ దోమలను నియంత్రిస్తుంది..మస్కిటో కాయిల్స్ నుంచి వెలువడే పొగ దోమలకు నిరోధకంగా ఉపయోగపడుతుంది. ఇంకా ఇంట్లో ఉన్న దోమలను బయటకు పంపేందుకు, తరిమికొట్టేందుకు పొగ బాగా సహాయపడుతుంది.. దీనిలో పలు క్రిమిసంహారక రసాయనాలను ఉపయోగిస్తారు.. అయితే.. దోమల కాయిల్స్ నుంచి వెలువడే పొగ.. మనషులకు ప్రమాదకరంగా మారుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది..: చాలా మంది ఆరోగ్య నిపుణులు ఒక మస్కిటో కాయిల్ నుంచి వెలువడే పొగ.. అనేక సిగరెట్లు తాగడంతో సమానమని చెబుతారు. ఈ కాయిల్‌లో అనేక రసాయనాలు ఉంటాయి. మస్కిటో కాయిల్స్ ను కాల్చిన తర్వాత దీనినుంచి వెలువడిన పొగ ఊపిరితిత్తులకు చేరుతుంది.. అలా చేరిన తర్వాత శరీరానికి హాని కలిగిస్తుంది.. ఇవి దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటాయి. దీని వల్ల భవిష్యత్తులో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఇందులో ఆస్తమా కూడా ఉంటుంది. చాలా మంది దీని కారణంగా చర్మ అలెర్జీ గురించి కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీని ప్రభావం విషపూరితమైనది.. ఇది మన మెదడుకు కూడా హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పర్యావరణానికి హానే..: మస్కిటో కాయిల్స్ వల్ల పర్యావరణం కూడా చెడు ప్రభావాలను చవిచూడాల్సి వస్తుంది. దాని విషపూరిత పొగ గాలిని కలుషితం చేస్తుంది.. విషపూరితం చేస్తుంది. దీనిని ఉపయోగించిన తర్వాత మనం చేతులు కడుక్కోవడం వల్ల అది నీటి వనరులలో కలిసిపోయి అక్కడి జంతువుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది.

## ప్రమాదకర రోగాలకు సూపర్ మెడిసన్..



ఔషధ గుణాలు అధికంగా ఉన్న వెల్లుల్లిని.. శతాబ్దాలుగా ఆయుర్వేద ఔషధంగా ఉపయోగిస్తున్నారు. వాస్తవానికి వెల్లుల్లి ఒక మసాలా దినుసు.. దీని వినియోగం ఆహార రుచిని పెంచుతుంది. అంతేకాకుండా శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పచ్చి వెల్లుల్లిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంపై చాలా సానుకూల ప్రభావం చూపుతుంది.. ఆయుర్వేదం ప్రకారం.. ప్రతిరోజూ ఒక రెబ్బ పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఈ రోజుల్లో ప్రబలంగా ఉన్న మూడు తీవ్రమైన వ్యాధుల చికిత్సలో వెల్లుల్లి వినియోగం ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.. కొలెస్ట్రాల్, హై బీపీ, షుగర్.. వ్యాధుల నియంత్రణకు వెల్లుల్లి దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. పరగడుపున రోజూ ఒక వెల్లుల్లి రెబ్బను తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..రోగనిరోధక శక్తి: వెల్లుల్లి రోగనిరోధక వ్యవస్థను బలపరిచే పోషకాలతో కూడిన ఆహారం. ఈ ఆహారంలో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, సెలీనియం పుష్కలంగా ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఖూ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో 146 మంది వ్యక్తులతో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. రోజూ ఒక వెల్లుల్లి రెబ్బను తినే వ్యక్తులకు ఇన్‌ఫెక్షన్, జలుబు వచ్చే ప్రమాదం 63% తక్కువగా ఉంటుంది. రక్తపోటు నియంత్రణ: బీపీని సాధారణీకరించడానికి వెల్లుల్లిని శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్నారు. పచ్చి వెల్లుల్లి నూనె తీసుకోవడం వల్ల బీపీని నార్మల్‌గా మార్చుకోవచ్చు. వెల్లుల్లిలోని అల్లిసిన్ సమ్మేళనం రక్తనాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ప్రయోగాత్మక, చికిత్సా ఔషధ పరిశోధన ప్రకారం వెల్లుల్లి సారం రక్తపోటును తగ్గిస్తుంది.

# పిచ్చి ఆకుల్లానే ఉంటాయి.. కానీ, పవర్‌ఫుల్..



బొప్పాయి పండులో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే బొప్పాయిని తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. ముఖ్యంగా బొప్పాయి పండు జీర్ణ ఆరోగ్యానికి ప్రసిద్ధి చెందింది.. బొప్పాయి పండుతోపాటు ఆకులు కూడా ఆరోగ్యానికి చాలామంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకులలో వివిధ ఆరోగ్య సమస్యలతో పోరాడటానికి సహాయపడే అనేక ప్రయోజనకరమైన పోషకాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ విషయాలను తెలుసుకోండి..ఇటీవలి కాలంలో, బొప్పాయి ఆకు నీరు లేదా దాని రసం దాని అద్భుతమైన ఆరోగ్య లక్షణాల కారణంగా బాగా ప్రాచుర్యం పొందింది. బొప్పాయి ఆకు రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి ఆకు రసం ఆరోగ్యానికి వరమని.. వారానికి 3 సార్లు త్రాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయని పేర్కొంటున్నారు. అవేంటో తెలుసుకోండి.. బొప్పాయి ఆకు రసం మలబద్ధకం, ఉబ్బరం లేదా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది, మంటను తగ్గిస్తుంది. ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. డెంగ్యూ జ్వరంతో పోరాడడంలో బొప్పాయి ఆకు నీరు చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ఇది ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది డెంగ్యూ బారిన పడిన వ్యక్తులలో వేగంగా పడిపోతుంది. బొప్పాయి ఆకు రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుందని తేలింది. డెంగ్యూ చికిత్సలో ఇది సహజమైన.. సురక్షితమైన ఎంపిక. బొప్పాయి ఆకులలో విటమిన్-సి, విటమిన్-ఇ, అనేక ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి కాపాడతాయి. కణాల నష్టాన్ని నివారిస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బొప్పాయి ఆకుల్లో ఉండే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పి లేదా ఇతర తాపజనక సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. బొప్పాయి ఆకులలో ఉండే ఎసిటోజెనిన్లు కాలేయాన్ని మురికి నుంచి కాపాడతాయి. దాని పని సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110